ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -194 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం 23 అక్టోబర్ 2025

# 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తో
# వేగంగా అనుమతులు

## ఏపీలోని పెట్టుబడుల అవకాశాలను వివరించిన సీఎం

- యూఏఈలో సీఎం చంద్రబాబు..
- పెట్టుబడులే లక్ష్యంగా తొలిరోజు భేటీలు
- తొలిరోజు భారత రాయబారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ
- విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రస్తావన
- యూఏఈలోని తెలుగువారికి అండగా నిలవాలని ఎంబసీకి విజ్ఞప్తి



అమరావతి, **అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు తన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా తొలిరోజైన బుధవారం ఆయన దుబాయ్‌లో పారిశ్రామికవేత్తలు, భారత రాయబార కార్యాలయ అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను వారికి వివరించి, ఏపీకి రావాల్సిందిగా ఆహ్వానించనున్నారు. తొలిరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీశ్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, పోర్టులు, లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను ఆయన వారికి వివరించారు.

మిగతా 2లో...



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు
# వ్యతిరేకంగా నిరసనలు

### అబద్దాలతో దబాయించడం చంద్రబాబుకు అలవాటు
### పోస్టర్ రిలీజ్ చేసిన వైకాపా నేత సజ్జల తదితరులు

అమరావతి, **అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయిమిగతా 2లో...



## 15 శాతానికి తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..

- అమెరికాతో భారత్ డీల్..!
- భారత ఎగుమతులపై ప్రస్తుతం 50 శాతం వసూలు చేస్తున్న అగ్రరాజ్యం
- త్వరలో ఇరు దేశాల మధ్య కుదరనున్న ఒప్పందం..
- అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల ఎంట్రీ..!

2లో.

# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ

## బ్రిస్బేన్‌లో పాపులస్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ


- ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న లోకేశ్
- ప్రపంచ ప్రఖ్యాత స్టేడియాల నిర్మాణంలో పాపులస్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు
- అత్యాధునిక క్రీడా సౌకర్యాల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి
- పర్యావరణహిత, కమ్యూనిటీ క్రీడా సముదాయాల డిజైన్లు అందించాలని కోరిక
- పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ప్రణాళికలు



అమరావతి, **అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ 'పాపులస్' ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీడా మైదానాలకు రూపకల్పన చేసిన ఈ సంస్థ సహకారంతో ఏపీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మిగతా 2లో...

# దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్

- భారీ వర్షాలతో తమిళనాడు అతలాకుతలం..
- ఇద్దరు మహిళలు మృతి
- బంగాళాఖాతంలో అల్పపీడనం..



2లో.

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

### సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
### ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
### నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

హైదరాబాద్,**అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** :తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారుమిగతా 2లో...



## అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

- శబరి గిరుల్లో చారిత్రక ఘట్టం..
- ఇరుముడితో పడిమెట్లెక్కిన రాష్ట్రపతి..
- శబరిమలలో ముర్ము ప్రత్యేక పూజలు



2లో.

# రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి పూర్తి చేయాలి

### రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్,**అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి కొత్త భవనాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో...



# పీపీపీ మోడల్‌లోనే కాలేజీల నిర్మాణాలు

### ఐదేండ్లలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరగలేదు
### : మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి, **అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )** మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ఐదు వేలకోట్లు పనులకు ఐదు వందలకోట్ల పనులు చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో పది మెడికల్ కళాశాలలుమిగతా 2లో...

## ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ తో

# వేగంగా అనుమతులు

(మొదటి పేజి తరువాయి)

విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయనుందన్న విషయాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు.పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానం ద్వారా తమ ప్రభుత్వం వేగంగా అనుమతులు మంజూరు చేస్తోందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. యూఏఈలోని వివిధ సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీకి పెట్టుబడులను ఆకర్షించే అంశంపై కూడా ఈ భేటీలో ప్రత్యేకంగా చర్చించారు. ఇదే సమయంలో, యూఏఈలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం చంద్రబాబు ఎంబసీ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. “ప్రధాని మోదీ కృషితోనే భారత్‌లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఆయన ప్రపంచవ్యాప్తంగా భారతదేశ బ్రాండ్‌ను ప్రచారం చేస్తున్నారు. ఆయన వల్లే భారత్-యూఏఈ మధ్య వాణిజ్య, పెట్టుబడుల సంబంధాలు బలపడ్డాయి” అని చంద్రబాబు అన్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

# దక్షిణ ఏపీకి రెడ్ అలర్ట్

అమరావతి, **అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్ )**

తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కడలూరు జిల్లాలో కుండపోత వానకు ఓ నివాసం కూలిపోవడంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రాబోయే 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉండటంతో తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

వాతావరణ శాఖ తమిళనాడులోని చెంగల్‌పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుతురై జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాలకు కూడా రెడ్ అలర్ట్ ప్రకటించింది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 24 గంటల వ్యవధిలో 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.వర్షాల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలకు 12 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక శిబిరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చెంగల్‌పట్టు కలెక్టర్ డి. స్నేహ మాట్లాడుతూ, “వర్షాలకు ముందే పూడికతీత పనులు పూర్తి చేశాం. నీటిని తోడే పంపులు, సహాయక కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్లు సిద్ధంగా ఉన్నాయి” అని తెలిపారు.భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని 13 జిల్లాల్లో పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తూత్తుకుడి, తిరువారూర్ జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. నాగపట్నం, తిరువారూర్ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జేసీబీలు, బోట్లు, చెట్లను తొలగించే యంత్రాలతో పాటు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు.

# తెలంగాణ రవాణాచెక్ పోస్టుల ఎత్తివేత

(మొదటి పేజి తరువాయి)

చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు

అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగానిరసనలు

(మొదటి పేజి తరువాయి)

అబద్దాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే

వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉధృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని



గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు.అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది. పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్‌తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు’ అని అన్నారు.

# స్పోర్ట్స్ హబ్ దిశగా ఏపీ

(మొదటి పేజి తరువాయి)

పాపులస్ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ షాన్ గల్లఘర్, ఆసియా పసిఫిక్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ ఎలిజబెత్ డిసిల్వాలతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న పాపులస్ సంస్థ.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ (సర్దార్ పటేల్) స్టేడియం, లండన్ ఒలింపిక్ స్టేడియం, న్యూయార్క్‌లోని యాంకీ స్టేడియం వంటి 3,500కు పైగా ప్రాజెక్టులను డిజైన్ చేసింది. ప్రస్తుతం భారత్‌లో ఎల్ అండ్ టీ సంస్థతో కలిసి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పనిచేస్తోంది.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏపీలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. “రాష్ట్రంలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియంలు, శిక్షణా కేంద్రాల నిర్మాణానికి మీ డిజైన్ సహకారం అందించండి. పర్యావరణ హితమైన, ఇంధన సామర్థ్యం గల క్రీడా, వినోద వేదికల నిర్మాణంలో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి” అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కమ్యూనిటీ క్రీడా సముదాయాలు, పర్యాటకాన్ని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఇంటిగ్రేటెడ్ ఈవెంట్ స్పేస్‌ల రూపకల్పనలో కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు.

### భారత రొయ్యల దిగుమతికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఆస్ట్రేలియా

అమెరికా విధించిన భారీ సుంకాలతో తీవ్రంగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ రొయ్యల పరిశ్రమకు భారీ ఊరట లభించింది. దాదాపు ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, భారత రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేసింది. ఈ పరిణామం దేశీయ రొయ్యల ఎగుమతుల్లో 80 శాతం వాటా కలిగిన ఏపీ రైతులకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.

ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఏడు రోజుల పర్యటనలో ఉన్న ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ శుభవార్తను స్వయంగా ప్రకటించారు. “భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు ఎప్పటినుంచో అడ్డంకిగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. వైట్ స్పాట్ వైరస్ కారణంగా ఆస్ట్రేలియా విధించిన పరిమితులు తొలగిపోయాయి. భారత రొయ్యలకు తొలి దిగుమతి అనుమతి లభించింది. ఇది ఈ రంగంలో ఒక పెద్ద ముందడుగు” అని లోకేశ్ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా తెలిపారు.

2017 జనవరిలో కొన్ని రొయ్యల సరుకుల్లో ‘వైట్ స్పాట్ వైరస్’ గుర్తించడంతో ఆస్ట్రేలియా ప్రభుత్వం భారత్ నుంచి పొట్టు తీయని రొయ్యల దిగుమతులపై నిషేధం విధించింది. అప్పటి నుంచి భారత ఎగుమతిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు, ఇటీవల ట్రంప్ హయాంలో అమెరికా ప్రభుత్వం భారత రొయ్యలపై 59.72 శాతం వరకు సుంకాలు విధించడంతో ఏపీ రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో ఏపీ నుంచి 70 శాతం రొయ్యలు అమెరికాకే ఎగుమతి అయ్యేవి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మార్కెట్ తిరిగి తెరచుకోవడం కీలకంగా మారింది.

అయితే, ఈ అనుమతులు కొన్ని కఠినమైన షరతులకు లోబడి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. “ఆస్ట్రేలియా కొన్ని షరతులతో ఒక కన్సైన్‌మెంట్‌కు అనుమతి ఇచ్చింది. వ్యాధి రహిత జోన్లలో సేంద్రియ పద్ధతిలో పెంచిన రొయ్యలను మాత్రమే దిగుమతి చేసుకోవాలనేది కొత్త నిబంధన. రొయ్యలను డీవెయిన్ చేసి, ఫ్రోజెన్ స్థితిలో పంపాలనే పాత షరతులు కూడా ఉన్నాయి” అని ఆక్లాండ్‌కు చెందిన హ్యాస్పర్ బ్రాండ్ ల్యాబ్స్ ప్రతినిధి దిలీప్ మద్దుకూరి వివరించారు. ఈ తాజా పరిణామం అమెరికా మార్కెట్‌లో సవాళ్లను ఎదుర్కొంటున్న ఏపీ రైతులకు కొత్త అవకాశాలను అందిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## పీపీపీ మోడల్‌లోనే కాలేజీల నిర్మాణాలు

(మొదటి పేజి తరువాయి)

పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు. ఆయన వచ్చి కట్టే వరకు విద్యార్థులు నష్టపోయారని.. అయినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే డెబ్బై శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలను కాశారా అంటూ ఫైర్ అయ్యారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారని మంత్రి మండిపడ్డారు. ఉద్దానం విషయంలో కూడా రాద్దాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. అన్నీ సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## రెండేళ్లలో ఉస్మానియా ఆసుపత్రి పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు ఆధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లుగా గదుల నిర్మాణం, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పదిరోజులకు ఒకసారి పర్యటించాలని సూచించారు.

## అయ్యప్ప సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం ఒక చారిత్రక ఘట్టానికి వేదికైంది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం స్వామివారిని దర్శించుకున్నారు. తద్వారా, ఈ ప్రఖ్యాత పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన తొలి మహిళా దేశాధినేతగా ఆమె చరిత్ర సృష్టించారు. గతంలో 1970లలో మాజీ రాష్ట్రపతి వీవీ గిరి శబరిమలను సందర్శించగా, ఆ తర్వాత అయ్యప్పను దర్శించుకున్న రెండో భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు.కేరళలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆమె శబరిమలకు చేరుకున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు పంబా బేస్ క్యాంపు వద్దకు వచ్చిన ఆమె, మొదట పంపా నదిలో పాదాలను శుభ్రం చేసుకుని, సమీపంలోని గణపతి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నల్ల చీర ధరించి సంప్రదాయబద్ధంగా ‘కెట్టునిర’ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆమె ‘ఇరుముడికెట్టు’ను సిద్ధం చేశారు. రాష్ట్రపతితో పాటు ఆమె అల్లుడు గణేష్ చంద్ర హెూంబ్రామ్, ఇతర సిబ్బంది కూడా ఇరుముడిని సిద్ధం చేసుకున్నారు.పంబ నుంచి ప్రత్యేక వాహనంలో సన్నిధానానికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ తంత్రి కందరారు మహేష్ మోహనారు ‘పూర్ణకుంభ’ స్వాగతం పలికారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ కూడా ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ద్రౌపది ముర్ము పవిత్రమైన ఇరుముడిని తలపై పెట్టుకుని, 18 మెట్లను ఎక్కి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆమె ఇరుముడిని ప్రధాన అర్చకులు తీసుకుని పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మాలికాపురం ఆలయాన్ని కూడా ఆమె సందర్శించారు.రాష్ట్రపతి పర్యటనపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. “ఆమె వయసు 67. ఆమె ఏ నిబంధనలను ఉల్లంఘించలేదు, ఏ విశ్వాసాన్ని గాయపరచలేదు %-% కేవలం గౌరవించారు. ఇరుముడితో అయ్యప్పను దర్శించుకున్న తొలి రాష్ట్రపతిగా నిలిచారు” అని ఆయన పేర్కొన్నారు. “భక్తి అనేది నిశ్శబ్దంగానే నిలబడుతుందని ఈ పర్యటన గుర్తుచేసింది. కోట్లాది అయ్యప్ప భక్తులను ఏకం చేసే విశ్వాసానికి ఈ క్షణం అద్దం పడుతోంది” అని ఆయన తన పోస్టులో రాశారు.మహిళల ప్రవేశంపై 2018లో సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఒక మహిళా దేశాధినేత ఆలయాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, రాష్ట్రపతి పర్యటన సందర్భంగా సాధారణ భక్తుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు తెలిపారు.

# 15 శాతానికి తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..

### అమెరికాతో భారత్ డీల్..!

మనదేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ లు తగ్గనున్నట్లు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుందని పేర్కొన్నాయి. ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాలోకి దిగుమతి అవుతున్న వస్తువులపై 50 శాతం పన్ను వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రష్యా నుంచి చమురు దిగుమతి చేస్తున్నందుకు ట్రంప్ 25 శాతం ప్రతీకార సుంకాలు కూడా ఉన్నాయి. అయితే, ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదురుతుందని, ఆ తర్వాత ట్రంప్ సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉందని తెలిపాయి.రష్యా నుంచి తగ్గనున్న దిగుమతులు ఒప్పందంలో భాగంగా రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ తగ్గించనుందని, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్లోకి అనుమతించనుందని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. కేంద్ర ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా వాణిజ్య ఒప్పందం ఖరారుపై విశ్వాసం వ్యక్తంచేశారు.

వ్యవసాయ ఉత్పత్తుల కోసం ట్రంప్ పట్టు..

భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు కీలకంగా మారాయి. తమ వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ తలుపులు బార్లా తెరవాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఈ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకపోవడంతో చర్చలు ముందుకు సాగడంలేదు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరపడంపైనా ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారు. అయితే, ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశాలపై పరస్పర అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.

### భారత మార్కెట్లలోకి అమెరికా మొక్కజొన్న

రష్యా నుంచి దిగుమతులు క్రమంగా తగ్గించడంతో పాటు అమెరికా మొక్కజొన్న, సోయామీల్‌ను కూడా భారత మార్కెట్లోకి అనుమతించే అవకాశం ఉన్నట్లు సదరు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే మొక్కజొన్నపై 15 శాతం దిగుమతి సుంకం కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ట్రేడ్ వార్ పరిస్థితుల నేపథ్యంలో అమెరికా నుంచి మొక్కజొన్న దిగుమతులను చైనా తగ్గించుకుంది. ఈ పరిస్థితుల్లో తమ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ట్రంప్ ప్రత్యామ్నాయంగా భారత మార్కెట్లలోకి ఎంట్రీ ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు.

# గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

## ఆర్.డీ.ఓ కేశవ నాయుడు

**అనంతపురం వైద్యం, అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా గర్భస్థ లింగ నిర్ధారణ చట్టాన్ని వైద్యశాఖ అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి కేశవ నాయుడు ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై అమలు పై స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అనంత పురం డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం ఆర్డీఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పి. సి. మరియు పి ఎన్ డి టి యాక్ట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ కేశవ నాయుడు మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ ప్రైవేట్ ఆసుపత్రుల పై ప్రత్యేక నిఘా ఉంచి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా టీనేజ్



ప్రెగ్నెన్సీ పై చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి. హెచ్.సి ల లో , ఏరియా ఆసుపత్రులలో ఆడపిల్లల ప్రాముఖ్యత తెలిపే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు . ఈ సందర్భంగా సమావేశంలో ఐ సి డి ఎస్ మరియు వైద్య ఆరోగ్యశాఖ లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి బాల్య వివాహాల నివారణ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే స్కానింగ్ సెంటర్ ల పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని తీర్మానించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గర్భవిచిన్న మాత్రలు అమ్మకం జరుపుతున్న మూడు దుకాణాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని సమంత శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు మరియు పీడియాటిషన్ హెచ్ ఓ డి డా. రవికుమార్ ,గైనకాలజిస్ట్ డా. రేణుక ,పెథాలజిస్ట్ డా. శ్రీధర్, డా. దుర్గేష్ , కే. శాంతలాల్ ,సిఐ , రెడ్ సంస్థ భానుజా ,ఐసిడిఎస్ సంధ్యారాణి, ఎపిఆర్ఓ ఫక్రుద్దీన్,డిప్యూటీ హెచ్ఈవోలు, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్, డిఇఓ శ్రీకాంత్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి పాల్గొన్నారు.

# రైతులకు దాల్ మిల్ సూరి

# రూ.300 కోట్లు కుచ్చు టోపీ

### పరారీలో ఉన్న దాల్ మిల్ సూరి వరంగల్ లో అరెస్టు -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్

**శ్రీ సత్యసాయి క్రైమ్, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**

ధనార్జనే ధ్యేయంగా వ్యాపార ముసుగులో రైతులను మోసగించిన దాల్ మిల్ సూరిని కొత్తచెరువు డి.ఎస్.పి, ఏఎస్పిసిఐ , సీఐ, పోలీసులు ఎంతో చాకచక్యంగా వల పన్ని వరంగల్ లో అరెస్టు చేశారు. అందులో భాగంగానేవ్యాపారాల ముసుగులో రైతులను, వ్యాపారస్తులను దాదాపు 300 కోట్ల దాకా మోసాలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే ఒక భూ వివాదం అత్యాయత్నం కేసులో ముద్దాయిగా ఉన్న అతడు గత ఆరు నెలల నుండి పరారీలో ఉన్నాడు. బుధవారం కొత్తచెరువుకు చెందిన దాల్ మిల్ సూరిని వరంగల్ లో పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ మీడియా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పి ఎస్. సతీష్ కుమార్ ఐపిఎస్ , డిఎస్పి విజయ్ కుమార్ తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిందితుడు దాల్ మిల్ సూరి, తన తమ్ముడు పాండు, కుటుంబసభ్యులతో కలిసి రైతులు, వ్యాపారస్తులను మోసం చేసి సుమారు 300 కోట్ల రూపాయలను కాజేసిన వైనాన్ని వెల్లడించారు. నిందితుడు దాల్ మిల్ సూరి వారి కుటుంబ సభ్యుల



ఆస్థులను జప్తు చేసే విదంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ తరహాలో రైతులను మోసం చేస్తూ పదే పదే ఇటువంటి నేరాలు పాల్పడే వారిపై ఆర్గనైజెడ్ క్రైమ్ క్రింద కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ క్రింద వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అయితే రైతులు, వ్యాపారస్తులు ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గత ఆరు నెలల నుండి పరారీలో ఉన్న దాల్మిల్ సూరి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వరంగల్ లో అరెస్టు చేశారని తెలిపారు మోరిమి శెట్టి సురేష్ అలియాస్ దాల్ మిల్ సూరి, (53),తండ్రి వెంకటరామప్ప, వృత్తి దాల్ మిల్ వ్యాపారము, ఇంటి నెంబర్ 1/195, ధర్మవరం రోడ్, కొత్తచెరువు (గ్రామం) మండలం , శ్రీ సత్య సాయి జిల్లా. తన వ్యాపార వ్యూహాలతో, మోసాలతో రైతులకు అధిక లాభాలు ఆశ చూపించి, అప్పు మీద ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి,హోల్‌సేల్ వ్యాపారం పేరుతో అమాయక రైతులను, సన్నకారు వ్యాపారులను మోసం చేసి, వారి వద్ద నుండి భారీ మొత్తాలను దోచుకొని వారికి భారీ ఆర్థిక నష్టాన్ని కలగ చేస్తాడన్నారు. వీటితో పాటు అనేక శారీరక నేరాలు, మోసాలు, వైట్ కాలర్ నేరాలు, ఎస్సీ,ఎస్టి కులాల వారిపై దౌర్జన్యాలు, దాడులు చేయడం ఇతని నేర ప్రధానమని తెలియజేశారు. ఇతనిపై జిల్లాలో - 26 కేసులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మరో 26 కేసులు, వీటితో పాటు కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో మరికొన్ని కేసులు కలిపి మొత్తం ఇతనిపై మొత్తం 57 కేసులు నమోదయాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు. కేసులలో దర్యాప్తు త్వరగా పూర్తి అయ్యేలా, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులలో త్వరగా విచారణ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టి, నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సూరిని ఆర్గనైజెడ్ క్రిమినల్ గా గుర్తిస్తూ ఇతని పైన ఆర్గనైజెడ్ క్రైమ్ క్రింద కేసులు నమోదు చేశారన్నారు. అదే విధంగా ఇతనిపైన పీడీ యాక్ట్ క్రింద చర్యలు చేపట్టనున్నారు. దీనిని సవాల్ చేస్తూ సూరి హైకోర్ట్ లో పిటీషన్ వేశారు. గౌరవ ఏపి హైకోర్ట్ వారు ఇతని నేర చరిత్రను పరిశీలించి ఇతని పీటీషన్ ను కొట్టివేయడం జరిగింది. అయితే ఈ కేసులో కీలకంగా పనిచేసిన డీఎస్పీ విజయ్ కుమార్, కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ సిబ్బందిని , జిల్లా ఎస్పీ అభినందించారు. సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, కొత్తచెరువు సీఐ మారుతి శంకర్, సిఐలు శ్రీనివాసులు,గోపీనాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బి.సి.హాస్టల్ ను సందర్శించిన యం.యం.డి.ఇమామ్





**అనంతపురం ఎడ్యుకేషన్, అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** రాయదుర్గం పట్టణంలోనీ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహమును బుధవారం అనంతపురం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ వలి, కే.శివకుమార్ సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులకు వసతి గృహంలో ఉదయం అల్పాహారం, భోజన మెను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులు లతో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో వార్డెన్ ఎక్కడ అని విద్యార్థులకు అడగగా సెలవులో ఉన్నారని తెలిపారు. వసతి గృహంలోని వంటశాలను, మరుగు దోడ్లు, రూములను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శుభ్రంగా ఉన్న కూరగాయలు, చెడిపోని కోడిగుడ్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన అన్నము, పప్పు, చారు, మజ్జిగ తదితర వాటిని విద్యార్థులకు అందజేయాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేశారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి చుట్టు ప్రక్కల మురికి నీరు నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వస్తాయని తెలిపారు. అయితే వాటి నుండి రక్షణ పొందే దిశగా విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. లేకుంటే జ్వరాల బారినపడి అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉండటం పై హాస్టల్ వార్డెన్ కు చెప్పి మున్సిపల్ కార్యాలయం వారికి మాట్లాడి ఫాగింగ్ నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని చెప్పారు. అలాగే ప్రస్తుత సంవత్సరం ప్రభుత్వం నుండి కాస్మోటిక్స్ చార్జెస్ రాలేదని దాని వలన ఇబ్బందిగా ఉందని విద్యార్థులు తెలపడం తో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామనన్నారు. అదేవిధంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని ఈ సంవత్సరం కళాశాలలో బాగా చదివి ఉత్తమమైన ఫలితాలను సాధించలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ వలి, కే.శివకుమార్ విద్యార్థులుకు తెలియజేశారు.

# రిలే నిరాహార దీక్షలు చేపట్టిన క్షవర వృత్తిదారులు

### మద్దతు తెలిపిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ



**అనంతపురం గుంతకల్ , అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం కార్పొరేట్ సెలూన్ షాపులను వ్యతిరేకిస్తూ జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన కమిటీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ క్షవర వృత్తిదారులు వంశపారపరంగా కులవృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్నారని తెలియజేశారు. ఈ వృత్తిలో పట్టణంలో దాదాపుగా 450 షాపులను ఏర్పాటు చేసుకొని 2 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే ఇప్పుడు ఇతర కులాల వారు కార్పొరేట్ సెలూన్ షాపులను ఏర్పాటు చేస్తూ ఉండడంతో వారి కులవృత్తి అయిన క్షవర వృత్తి దెబ్బతిని వారికి ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. గత 50 రోజులుగా వారి కులవృత్తి దెబ్బ తినకుండా జరుపుతున్న పోరాటాల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షవర వృత్తిదారుల షాపులను అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసి తోడ్పాటు అందించాలని,వారి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి , జిలాన్ , రామాంజనేయులు ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్, భాష, విశ్వనాధ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆదాయ వనరులు సృష్టించాలి

### -జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం జడ్పీ, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** "గ్రామ పంచాయితీ స్వంత ఆదాయ వనరులు" పై మండల అభివృద్ధి అధికారులకు, డిప్యూటి యం.పి.డి.ఓ ఈనెల 22 నుండి 23 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి భవనం నందు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మెదటగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బోయగిరిజమ్మ మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామాలే దేశ పట్టు కొమ్మలుగా అభివర్ణించారన్నారు. అలాంటి గ్రామాలలో పటిష్టమైన పిఆర్ శాఖలోని మూడంచెల వ్యవస్థలో కీలకమైన గ్రామ పంచాయితీలు స్వశక్తితో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే పంచాయితీ సొంత నిధులను మెరుగుపరచాలని తెలియజేశారు. పంచాయితీకి ఆదాయాన్ని సృష్టించే వనరులను ఏర్పరచుకోవడం, వాటిని కాపాడుకోవడం చాలా కీలకమన్నారు. అలాంటి అంశాన్ని ఈ శిక్షణ సారాంశంగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, అధికారులందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, అనంతరం పంచాయితీలలో స్వంత ఆదాయ వనరులను పెంపొందించి, పంచాయితీలను సమగ్ర అభివృద్ధి దిశలో నడిపించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివశంకర్, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య, అనంతపురము డి.డి.ఓ, యం.పి.డి.ఓ లు, డిప్యూటి యం.పి.డి.ఓ లు మరియు డి.పి.ఆర్.సి సిబ్బంది పాల్గొనారు.

## నీటి వనరులపై ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వరరెడ్డి సమీక్ష

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 22,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నీటి సరఫరా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పచ్చి కరువుతో పత్తి రైతులకు జరిగిన నష్టంపై చర్చించారు. రబీ సీజన్కు బ్లాక్ గ్రామ్ మినీ కిట్లు అందజేయాలని, ఉల్లి రైతులకు తగిన మద్దతు ధర కల్పించాలని సూచించారు. తాగునీటి నిల్వలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# పాఠశాలలో క్రీడా పండుగ

### ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలకు తేదీలు ఖరారు - ప్రారంభమైన అనంతపురం రూరల్ మండల స్థాయి జట్ల ఎంపిక

**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**

స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల నిర్వహణ ఈనెల 24, 25 న రెండు రోజులు పాటు చియ్యేడు ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడు ఉన్నత పాఠశాలలో

ఎస్ జి ఎఫ్ అనంతపురం రూరల్ మండల స్థాయి క్రీడ పోటీలను బాల బాలికలకు నిర్వహించనున్నట్లు హెచ్ ఎం విశ్వనాథ్, మండల కో ఆర్డినేటర్ , పిడి వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 24,25 న స్కూల్ గేమ్స్ క్రీడ పోటీలకు సమాయత్తమయ్యారు. పాఠశాల క్రీడా స్థాయిలో అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలబాలికలకు వేరువేరుగా అనంతపురం రూరల్ మండల స్థాయిలో జట్లను ఎంపిక చేసి డివిజనల్ స్థాయికి పంపిస్తారు. రూరల్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీల తేదీలు ఖరారు కావడంతో క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకుంది. క్రీడా పోటీలను ఈ 24న బాల బాలికల జట్లకు చెస్ క్రీడా అంశాల్లో పోటీలు



నిర్వహించనున్నారు. ఈనెల 24 బాలురకు,25 బాలికలకు క్రీడా పోటీలు వాలీ బాల్ ,కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్ , చెస్, యోగా, బాడ్మింటల్ క్రీడలు జరుగుతాయి. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడా కారులందరూ ఎంట్రీ ఫామ్ తీసుకొని తప్పకుండా రావాలి. ఆయా క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడా కారులను అనంతపురం డివిజనల్ స్థాయికి ఎంపిక చేయనున్నారు. ఉన్నత పాఠశాల స్థాయిలో అండర్14, అండర్ 17 విభాగంలో అనంతపురం రూరల్ మండల ఎంపికలో ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 24న ఉదయం 9.30 కుప్రారంభమవుతాయని స్కూల్ గేమ్స్ ని విజయవంతం చేయాలని ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్ కోరారు. ఎంట్రీ ఫామ్ ను తప్పకుండా తీసుకురావాలని అందులో ఏపీ ఏఆర్ నంబర్ కానీ, పెన్ నంబర్ కానీ తప్పనిసరిగా ఉండాలన్నారు. మిడ్ డే మీల్ ఫామ్ కూడా తప్పకుండా తీసుకురావాలని కోరారు. మండల స్థాయి క్రీడ పోటీలలో అండర్ 14 ఏజ్ గ్రూప్ విభాగంలో 01.01.2012 తరువాత జన్మించిన వారే ఉండాలన్నారు. అండర్ 17 ఏజ్ గ్రూప్ విభాగంలో 01.01.2009 తర్వాత జన్మించిన వారే ఉండాలన్నారు. రూరల్ మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే బాలబాలికలు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. అంతేకాక ఈ నెల 24న బాలురు , 25న బాలికలు మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాలని వేణుగోపాల్ పీడీ తెలియజేశారు.

# పేదలకు ఇంటి పట్టాలను వెంటనే ఇవ్వాలి

### పాల్యం నారాయణస్వామి సీపీఐ జిల్లాకార్యదర్శి

**అనంతపురం శింగనమల, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జిల్లా స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బుక్కరాయసముద్రం మండలం కార్యదర్శి బండి రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాళ్యము నారాయణ స్వామి హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో శత జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని తెలిపారు. ముగింపు సభలు తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో 5 లక్షల మందితో ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. అయితే పార్టీ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టేటువంటి ప్రజావ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సంసిద్ధమవ్వాలని





పిలుపునిచ్చారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలంలో ఉన్నట్టు వంటి వీరభద్ర కాలనీ, కెవిఎస్ నగర్, గిరి ప్రసాద్ నగర్ లలో దాదాపు 1000 కుటుంబాలు గత 28 సంవత్సరాలుగా జీవిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి నివాసమున్న ప్రజలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ బలోపేతానికి నాయకులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పార్టీకి పట్టు ఉన్న అన్ని గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని దానికి సంబంధించిన కార్యక్రమాలని రూపొందించుకోవాలని పార్టీ నాయకులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శి చెన్నప్ప యాదవ్, మండల కార్యదర్శులు పెద్దయ్య, టీవీ రామాంజనేయులు శ్రీనాథ్ చౌదరి,శ్రీనివాసులు,చేనేతమధు, చికెన్ బాషా,రామసుబ్బారెడ్డి, బుక్కరాయసముద్రం మండల సహాయ కార్యదర్శి ఆనంద్ కుమార్, కౌన్సిల్ సభ్యులు లక్ష్మీదేవి సుంకన్న, సర్దా%శీ%, షీనా , మహదేవ్, విజయ్, అంజనమ్మ, శివమ్మ, మధు, కుళ్ళాయమ్మ, హాజీబీ తదితరులు పాల్గొన్నారు.

# తీసుకున్న అక్రమ రుణాల సంగతి తేల్చండి

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం -పాలకవర్గం,ఏడిసిసి,డీసీఎంఎస్ అధికారులతో సమావేశం**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలి -రైతులందరికీ యూరియా, ఎరువులు అందాలన్న సునీత**






**అనంతపురం వ్యవసాయం, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీలో మీకు ఇచ్చిన పదవులను రైతులకు మెరుగైన సేవలందించే ఒక మంచి అవకాశం లాగా భావించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా రుణాలు తీసుకున్నారని అసలు భూమిలేని వారు, సభ్యత్వం లేని వారు కూడా రుణాలు తీసుకున్నారన్నారు. వీటిపై అధికారులు సమగ్రమైన విచారణ చేయించాలన్నారు. గత వారం రోజుల నుంచి సమావేశం ఉందని చెప్పినప్పటికీ ఎందుకు సరైన సమాచారంతో రాలేదని ప్రశ్నించారు. అర్హులకు అన్యాయం చేస్తూ పార్టీల పేరుతో రుణాలు ఇచ్చుకుంటూ పోతే సొసైటీల ఉద్దేశం ఎలా నెరవేరుతుందని అన్నారు. ఇకనుంచి ఇలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలు గురించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ కూడా చేయాలన్నారు. ఏడిసిసి బ్యాంకు తరపున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాలని చైర్మన్ కేశవరెడ్డిని కోరారు. అలాగే ఎక్కువగా రుణాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇటు రైతులకు ఎరువులు, యూరియా సకాలంలో అందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ కు సూచించారు. తరచూ దీనిపై సమీక్షలు జరిపితే అవసరాలు, సమస్యలు ఏంటన్నది తెలుస్తుందన్నారు. రాప్తాడు పరిధిలో ఆత్మకూరు, రాప్తాడుకు తక్కువగా ఎరువులు వచ్చాయని.. పట్టణ ప్రాంతం ఉన్న అనంతపురం రూరల్ కు ఎక్కువగా ఎరువులు యూరియా వచ్చిందన్నారు. ఇది ఏ విధంగా జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా.. వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇకపై నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దామాజపల్లి నరసింహులు, కనగానపల్లి నెట్టెం వెంకటేశ్వర్లు, రామగిరి ముత్యాలు, యాలేరు కృష్ణమోహన్ చౌదరి, మరూరు గోపాలు, ముట్టాల లింగన్న, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి, రాచానపల్లి పాములరాయి రఘు, చియ్యేడు లక్ష్మీనారాయణ, అన్ని సొసైటీల సీఈఓలు, సిబ్బంది, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, మేకల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## 1,75,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్22 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామానికి చెందిన ఉప్పులూరి స్వామి గుండె సంబంధిత వ్యాధితో బాధపడు తున్నారు. శస్త్రచికిత్స కోసం అవసరమైన నిధుల కోసం వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం రూ.1,75,000 విలువైన మంజూరు చేసింది. బుధవారం ఆ చెక్కును తాతయ్య స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర తెలుగు రైతు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి జామ ఆనందరావు, ఓర్సు పెద్ద వీరన్న, గోగినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ -ఆశీర్వాదం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 22: (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణం చెరువు బజార్‌కు చెందిన ప్రసాదపు అగ్గి రాముడు మనవరాలు, ప్రసాదపు నాగరాజు – లక్ష్మీ దంపతుల కుమార్తె ఓణీల వేడుక మహోత్సవం శుభంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఓణీల శోభా యాత్రకు స్థానికులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత వైభవంగా మార్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పిల్లలు దేవతల రూపాలంటూ ఆయన ప్రసంగంలో పేర్కొంటూ, ఆమెకు ఉజ్జ్వల భవిష్యత్తు కోరారు. కుటుంబ సభ్యులు,స్నేహితులు, బంధువులు, చెరువు బజార్ వాసుల సమక్షంలో ఈ వేడుక అందరినీ అలరించింది. సాంప్రదాయ పూజా కార్యక్రమా లతో పాటు, చిన్నారికి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

## నందిగామ రైతుబజార్ ఆకస్మిక తనిఖీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్22 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి రైతు బజార్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా, కూరగాయల వ్యర్థాలను మున్సి పాలిటీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లోనే వేసేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. లేకపోతే దుర్వాసన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ తనిఖీలో రైతుబజార్ ఈవో రవికుమార్, సూపర్వైజర్ శ్రీహరి, అన్నం బుచ్చిబాబు పాల్గొన్నారు.

## నందిగామ సీఐ మైనర్లకు కౌన్సిలింగ్

**- గాంధీ సెంటర్ వద్ద ట్రాఫిక్ తనిఖీలు**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 22: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద నందిగామ సీఐ నాయుడు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న విషయం గుర్తించి, వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, "ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది వారి జీవితానికి ప్రమాదం కలిగించొచ్చు," అని అన్నారు.అలాగే, తల్లిదండ్రులను అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు అప్పగించ కూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టి నట్టు తెలిపారు.పౌరుల్లో అవగాహన పెంచేందు కు ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని నందిగామ పోలీసులు పేర్కొన్నారు.

## "స్కూటీపై రోడ్డు సమస్యలపై పర్యవేక్షణ: ప్రజల సమస్యలపై నేరుగా స్పందించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య"



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్22 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ వార్డుల్లో రోడ్డు సమస్యలపై నేరుగా పర్యవేక్షణ చేపట్టిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యురాలైన తంగిరాల సౌమ్య, తన నియోజకవర్గంలోని పలు వార్డుల్లో నెలకొన్న రోడ్డు సమస్య లను స్వయంగా పరిశీలించేందుకు స్కూటీపై విహరించారని విశ్వసనీయ సమాచారం. స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదు లను గమనించిన ఆమె, అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై నేరుగా మార్గదర్శనం చేశారు.సామాన్య ప్రజల మధ్యనుండి సమస్యలను తెలుసుకోవాలన్న ఉద్దేశంతో ఆమె స్వయంగా పర్యవేక్షణ చేయడం ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది.

## మైలవరంలో వడ్డెర హామీలను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**- సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**విజయవాడ రూరల్, గొల్లపూడి అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్)** వడ్డెర సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జె.మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వడ్డెర సంఘానికి చెందిన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.వారు తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాల్లో, మైనింగ్ శాఖ పరిధిలో వడ్డెర్లకు క్వారీ లీజు ప్రీమియంపై 50% రాయితీ, అలాగే మైనింగ్ లీజుల్లో 15% రిజర్వేషన్ అమలు చేయడం ప్రధానమైంది.వడ్డెర్ల కష్టాలను గుర్తించి, వారికి సహకారం అందిస్తున్నందుకు ప్రభుత్వానికి మరియు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు కార్యకర్త లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐర్ల దుర్గారావు, బురుసు శివ, బొంతబాబు, అలకుంట పెద్దమట్టయ్య, కుంచం విష్ణు, వల్లెపు కనకేయ్య, బత్తుల కృష్ణ, తమ్మిశెట్టి రామాంజనేయులు, గుంజా వాసు తదితరులు పాల్గొన్నారు.

**ది విజయ కుందావారి కండ్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి బ్యాంక్**

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం - శుభంగా నిర్వహణ

**ముఖ్య అతిథి: శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్22 (రిపబ్లిక్ న్యూస్)** ఉదయం 10:30గం లకు 64వ డివిజన్ లోని "ది విజయ కుందా వారి కండ్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి బ్యాంక్" నూతన కార్య వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా, బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన సాదం శ్రీనాథ్ కు, అలాగే డైరెక్టర్లుగా నియమితులైన పొన్నం శేషగిరి మరియు దేవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కు శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రమాణం చేయించారు.కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చి 16 నెలలు పూర్తయిన ఈ సమయంలో రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ధాన్యం విక్రయించినా చెల్లింపులు ఆలస్యమయ్యే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు.

ప్రస్తుతం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ?1250 కోట్లు బకాయిలు జమ చేసినందున, ఆర్థికంగా ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. "రైతన్న నేస్తం" పథకం ద్వారా ప్రతి ఎకరాకు సంవత్సరానికి ?20,000 చెల్లించనున్నట్లు చెప్పి, తొలి విడతగా ?7,000 జమ చేసిందని వివరించారు.

యూరియా కొరత లేని విధంగా సరఫరా చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూసిన ప్రభుత్వం వ్యవసాయాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు.

పాడి రైతులు, మహిళా రైతులు ఈ ప్రాంతాల్లో అభివృద్ధి చెందు తున్నారన్న గర్వాన్ని వ్యక్తపరిచారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎరువుల సరఫరా, మార్కెటింగ్ సదుపాయాలు, పశుసంపద అభివృద్ధి వంటి రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలు రైతులకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు.కొత్తగా ఎన్నికైన బ్యాంక్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా ఉందన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలను మరవద్దు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 22)** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.హొలగుంద ఎస్సై దిలీప్ కుమార్ ఈరోజు హెబ్బటం గ్రామంలో 2008లో అమరుడైన బీఎస్ఎఫ్ జవాన్ బి. రామాంజనేయులుకు నివాళులు అర్పించారు.అలాగే ఆర్ఐ జావేద్, ఆర్ఎస్ఐలు హుస్సేన్, మాదప్ప, సురేష్ రెడ్డి లు కర్నూలులోని కొండారెడ్డి బురుజు సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ లో అమరుడైన గన్‌మెన్ రాముడు ఇంటిని, బీ క్యాంపు లోని ఆర్ఎస్ఐ నరసింహుల ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈనెల 31 వరకు అమరుల గ్రామ సందర్శన, చర్చా వేదికలు, వక్తృత్వ పోటీలు, పోలీసు పరాక్రమాల చిత్ర ప్రదర్శన, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, రక్తదానాలు, సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 31న సమైక్యతా దినోత్సవం సందర్భంగా యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో ఈ వారోత్సవాలు ముగియనున్నాయి.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



# పరిటాల అండతోనే పాపంపేట భూముల కబ్జా..!

## శోత్రియం డాక్యుమెంట్లను అడ్డుపెట్టుకుని రిజిస్టర్

## సర్వేయర్, విఆర్ఓ 176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు

## వీఆర్ఓ సంతకం ఫోర్జరీ..కబ్జాను ఖచ్చితంగా అడ్డుకుంటాం

## బాధితుల పక్షాన వైఎస్సార్‌సీపీ ఉద్యమబాట పడుతుంది

## రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** పరిటాల కుటుంబం అండతోనే పాపంపేట భూములను కబ్జా చేస్తున్నారని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 900 ఎకరాలు కల్గిన ఒక నగరాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. పాపంపేట ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న సమస్య అందరికీ తెలిసిందే. 1900 దశకంలో 930 ఎకరాల శోత్రియం భూములను శోత్రియందారులకు బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించిన తర్వాత అనేకమంది రైతులకు క్రయవిక్రయాలు చేశారు. 1954లో ఇనామ్ యాక్ట్ వచ్చిన తర్వాత నెల్లూరు సెటిల్‌మెంట్ అధికారిని నియమించి పట్టాలు మంజూరు చేశారు. నెల్లూరు సెటిల్‌మెంట్ పట్టాలు పొందిన తర్వాత ప్లాట్లుగా, వ్యవసాయ భూములుగా విక్రయించారు. శోత్రియం దారుల వారుసులు 1980లో ల్యాండ్ గ్రాబింగ్ కోర్టును ఆశ్రయించారు. అనంతపురం పట్టణంలోని 106 సర్వేనంబరులో నిర్మాణాల తొలిగింపునకు ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అప్పటినుంచి 2024 వరకు కూడా తొలిగింపు జరగలేదు. గత ప్రభుత్వంలో హైకోర్టును ఆశ్రయించిన శోత్రియందారుల వారుసుల ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు ఉత్తర్వులను అమలు చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ క్రమంలో 106 సర్వే నంబరులోని దాదాపు 3 ఎకరాల్లో నిర్మించుకున్న ఇళ్లను తొలిగించాలంటూ కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పటి కలెక్టర్ వాస్తవ పరిస్థితులు గమనించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నివాసాలు ఉంటున్న వారు హక్కుబద్దంగానే ఉంటున్నారని ఈ ఇళ్లను తొలిగించడం భావ్యం కాదని భావించారు. నేను ఎమ్మెల్యే గా ఆ సమయంలో పాపంపేట పరిధిలో ఉన్న 106 సర్వే నంబరు సంబంధం లేదని ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు సూచించింది అనంతపురం పట్టణంలోని 106 సర్వే నంబరు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాను. ఇందుకు అనుగుణంగానే హైకోర్టు ఇచ్చిన కంటెమ్ట్ ఆఫ్ కోర్టుకు రెవెన్యూ అధికారులు అఫడవిట్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు జడ్జి మిన్నకుండిపోయారు. అనంతపురం పట్టణంలోని 106 సర్వే నంబరులోని ఇళ్లను తొలిగించమని కోర్టు ఆదేశిస్తే...పాపంపేటలోని ఇళ్లను ఎలా తొలిగిస్తారు. కలెక్టర్ కళ్లు మూసుకున్నారా? ఆర్‌డిఓ, పోలీసుయంత్రాంగం కళ్లు మూసుకుందా? అని ఆవేదన వ్యక్తం చేశారు. రాచూరి కిరణ్ తదితరులు పరిటాల బంధువులకు మూడున్నర ఎకరాలు రిజిస్ట్రేషన్ జిపిఎ, 290 ఎకరాలకు పెండింగ్ రిజిస్ట్రేషన్ జిపిఎ చేశారు. ఆ ప్రాంతంలో ఎక్కడ ఖాళీ స్థలాలుంటే అక్కడ పరిటాల రవి బంధువు శ్రీరాములు స్వయంగా బోర్డులు నాటారు. తాను ప్రెస్‌మీట్ పెట్టి, కలెక్టర్‌ను కలిసి విన్నవించిన ఆ తర్వాత అదే శ్రీరాములు బోర్డులన్నీ తొలిగించారు. కొంతమందికి సంబంధించిన స్థలాలను వారిద్వారానే తొలిగించేలా చేశారు. ఈ క్రమంలో రెగ్యులరైజ్ చేసుకోండంటూ 10 సెంట్ల యజమానితో 30 లక్షలు తీసుకున్నారు. 19 సెంట్ల యజమానితో నెగోజేషన్ చేస్తున్నారు. ఈ డబ్బు అంతా ఈ ప్రాంతాన్ని గుత్తకు తీసుకున్న పరిటాల సిద్దార్థకు వెళ్తుంది. పరిటాల సునిత పెద్ద కొడుకుకు ధర్మవరం, చిన్న కొడుకుకు అనంతపురం రూరల్ మండలం అప్పగించింది. అక్కడ ఆయనకు 500 కోట్లు టార్గెట్. ఇక్కడ ఈయనకు 500 కోట్లు టార్గెట్. ఈ ప్రాంతంలో ఉన్న కొంతమంది టిడిపి బ్రోకర్లు ఇక్కడి భూములు, ఖాళీ స్థలాలపై ఆయనకు సమాచారం ఇస్తున్నారు. పాపంపేటలో నివాసం ఉంటున్న సాధారణ ప్రజలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు చట్టపరంగా పోరాడేందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు ఉన్న 296 ఎకరాలు ఏవిధంగా రిజిస్టర్ చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నివాసాలు ఉన్న వారికి ఎలాంటి చట్టబద్దత ఉందనేది పరిశీలించకుండానే కేవలం 1908లో ఇచ్చిన శోత్రియం డాక్యుమెంట్లను అడ్డుపెట్టుకుని ఎలా రిజిస్టర్ చేస్తారు. 1928లో డైక్లాయిడ్‌లో ఉన్న మా పూర్వీకుల పేర్లు కల్గిన భూములను మాకు రిజిస్టర్ చేస్తే 2 ఎకరాలకు పైగానే మాకు రిజిస్టర్లు అవుతాయి. కేవలం శోత్రియం కాగితాల ఆధారంగా ఎలా రిజిస్టర్ చేస్తారు.మండల సర్వేయర్, విఆర్ఓ 176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. పొజిషన్ సర్టిఫికెట్లు అంటే నివాశ ధ్రువీకరణపత్రాలు. దీనిపై కొందరు ఆర్‌టిఐ కింద కోరగా...వీఆర్ఓ సంతకం ఫోర్జరీ అని తేలింది. తప్పుడు పత్రాలతో కలెక్టర్ వద్దకు వెళ్లి కూర్చున్న జిపిఎ చేయించినవారు, చేయించుకున్నవారు ఆయనతో కాపి తాగి గ్రూపు ఫోటో తీసుకున్నారు. కలెక్టర్ గారు ఏమి మెసేజ్ ఇస్తున్నారు. మీ నుంచి న్యాయం ఆశించిన ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు. దేశంలో ఎప్పుడూ ఎక్కడా చూడని అతి పెద్ద భూకబ్జా. 900 ఎకరాలు కల్గిన ఒక నగరాన్ని కబ్జా చేయాలని కుట్ర చేస్తున్నారు. పరిటాల సునితతో సాధ్యమవుతుందని నేననుకోవడం లేదు. మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్...మీరు జోక్యం చేసుకుని సరిదిద్దాలి. ఇక్కడి ప్రజలకు, వారి ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత మీదే. ఈనాడు ద్వారా మంత్రం రచించారు. ఖాళీ స్థలాలు మాకు అప్పగించాలంటూ శోత్రియందారుల వారసులు అడుగుతున్నట్లు ఈనాడు పత్రిక రాసింది. ఖాళీ స్థలాలంటే భవిష్యత్ అవసరాల కోసం కొనుగోలు చేసిన స్థలాలవి. వాటిని మాత్రమే అప్పగించండి. ఇళ్లు నిర్మాణాలు జరిగిన వాటి జోలికి వెళ్లం అనే వారి వాదనను ఈనాడు పత్రిక వెలుగులోకి తీసుకురావడం వెనుక ఆంతర్యమేమిటి. విభజించు%-%పాలించు అనే మంత్రాన్ని ఈనాడు ద్వారా అమలు చేస్తున్నారు. నివాసాలు ఉన్నవారికి ఏమీ కాదు ఖాళీ స్థలాలున్నవారికే సమస్య అని చెప్పేప్రయత్నం చేశారు. అక్కడ గుంపుగా ఏర్పడిన 5%-%6 వేలమంది ఉద్యమబాట పట్టకుండా విభజించే ప్రయత్నానికి ఈనాడు పత్రిక కుట్ర పన్నింది. ఇందుకు అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. నువ్వు అధికారయంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని వారితో బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్నావు. ఇదే సమయంలో నేను ప్రజల పక్షాన నిలబడుతున్నా.
నీకు సంబంధం లేదని మాట్లాడినప్పుడు జిపిఎలు రద్దు చేయమని అధికారులను డిమాండ్ చేయాలి. వారిని కలవాలి. 14 ఇళ్లను కూల్చివేసినప్పుడు కూడా నువ్వు మాట్లాడలేదు. ఎందుకంటే జిపిఎ చేసినవారివద్ద పలచనవుతావు. ఏదైనా రాని నేను చూసుకుంటానని వారికి అభయం ఇచ్చావు. ఇప్పటికైనా కలెక్టర్, ప్రభుత్వం చొరవ తీసుకుని అక్రమ జిపిఎ రిజిస్ట్రేషన్ రద్దు చేయించాలి. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడాలి. లేదంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుంది. పాపంపేటలోని 930 ఎకరాలకు సంబంధించి 15 వేల కుటుంబాలతో కలిసి రోడ్లపైకి రావాల్సి వస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో పరిటాల కుటుంబం పలచనైంది. ఈ ఘటనతో రాష్ట్రంలోనూ పలచనకావొద్దని హితవు పలుకుతున్నా. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలను కాపాడాలి. లేదంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుంది.

## గుత్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. జగదీష్






**గుత్తి అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం సాయంకాలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిఐ రామారావు,ఎస్.ఐ సురేష్ గౌరవ వందనంతో జిల్లా ఎస్పీని స్వాగతం పలికారు.అనంతరం పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## విదేశాలకు వెళుతున్న మిథున్ రెడ్డికి
### శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణ్ భరత్



**చౌడేపల్లి అక్టోబరు 22 రిపబ్లిక్ న్యూస్** ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ కి16 మంది ఎంపీ ల బృందంతో ఆంధ్ర ప్రదేశ్ నుండి యువనేత రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విదేశీ పర్యటన వెళుతున్న సందర్భంగా వారిని హైదరాబాదులోని స్వగృహం నందు వైయస్సార్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రవిచంద్రా రెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజకు చేసిన సేవలే ఇంతటి గుర్తింపును తెచ్చాయి. అని కొనియాడారు, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్ళాలి అని రాష్టానికి దేశానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీసుకువస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి నాయకులు పుంగనూరు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో ఉండటం అదృష్టం గా భావిస్తున్నాం అన్నారు.

## పేకాటరాయులపై కేసు నమోదు





**చౌడేపల్లి అక్టోబర్ 22 రిపబ్లిక్ న్యూస్** పేకాట ఆడుతున్న ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని పెద్ద కొండా మరి పంచాయతీ పెద్ద కొండా మరి బోయకొండ వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కనే ఒకల కోళ్ల ఫారం నందు పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి సిబ్బందితో సరళి వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 52 పేక ముక్కలు రూ 10,140లు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాయలసీమ జిల్లాలలో మొక్కజొన్న పంటకు
## కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

### -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):**రాయలసీమ జిల్లాల్లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చనాయుడు గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, తీవ్ర ఇబ్బందులపై అచ్చనాయుడు గారికి మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు.ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ప్రకటనను విడుదల చేస్తూ..ఈ ఖరీఫ్ సీజన్‌లో రాయలసీమ ప్రాంతంలోని అనేక మండలాల్లో రైతులు విస్తారంగా మొక్కజొన్నను సాగు చేశారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట దిగుబడి సగానికి తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 కనీస మద్దతు ధర (%మీ్రా%) ప్రకటించినప్పటికీ, మార్కెట్‌లో రైతులకు కేవలం రూ. 1500 నుండి రూ. 1800 కంటే ఎక్కువ ధర లభించడం లేదని బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన రైతులు ఈ పరిస్థితుల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు.రైతాంగం చేసిన కృషికి న్యాయం జరుగాలంటే ప్రభుత్వం తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు మొక్కజొన్నలను సేకరించే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి అని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆలస్యం జరిగితే, రైతులు నిల్వ సదుపాయాలు లేక, నష్టం భయంతో తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందనీ, తద్వారా రైతాంగం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కింజరపు అచ్చంనాయుడు గారు వెంటనే చర్యలు తీసుకొని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస మద్దతు ధరను అమలు చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో 'రచ్చబండ'

### ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ





**గుత్తి అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణంలోని కే యం ఫంక్షన్ హాల్ నందు బుధవారం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి కోటి సంతకాలు భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు సాధారణ ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్లు ఉంది. కానీ అప్పుడే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంటోంది. అందుకే ఏ సమావేశం నిర్వహించినా వైకుంఠపాళి ఆడొద్దంటూ ప్రజలను వేడుకుంటున్నారు. ఏడాదిన్నరలోనే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తోందని, వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబుకు గుబులు పట్టుకుంటోందన్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుత్తిలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా రచ్చబండ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ తిప్పయ్య స్వామి హాజరయ్యారు.

డబ్బు సంపాదన కోసమే కళాశాలలను ప్రైవేట్ పరం

ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎంతో మంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేశామని, ఇంగ్లిష్ మీడియం తీసుకొచ్చామన్నారు. పేద పిల్లల చదువులకు అండగా ఉండడం కోసం 'అమ్మ ఒడి' పథకాన్ని అమలు చేశామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం, పేదలకు వైద్య విద్య చేరువచేయడం కోసం రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. 2023%-%2024 నాటికే ఐదు మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యా యన్నారు. అసలు కళాశాలలే నిర్మించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశారని, కానీ ఇటీవల ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) ఈ కళాశాలల్లో పీజీ సీట్లు మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే పాడేరు, పులివెందుల కళాశాలలను కూడా పూర్తి చేసినట్లు చెప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మెడికల్ కళాళాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తుండడం దారుణమన్నారు. చంద్రబాబు డబ్బు సంపాదన కోసమే కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు.
ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై తెలుగుదేశం పార్టీ మద్దతుదారుల్లోనూ వ్యతిరేకత ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ప్రజాభిప్రాయం ముందు ఎవరైనా తలవంచాల్సిందేనని, ఈ ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు తన నిర్ణయం మార్చుకునే వరకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలను విజయవంత చేయాలన్నారు.
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేస్తున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమిస్తున్నట్లు చెప్పారు. వైసీపీలోని కార్యకర్తలంతా కుటుంబ సభ్యులేనని స్పష్టం చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉండడం వైసీపీకి కొత్తకాదని, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.
జిల్లాలో ఎక్కడ చూసినా ఎమ్మెల్యేల కనుసన్నల్లో దోపిడీ రాజ్యం కొనసాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు, అనుచరవర్గం డబ్బే పరమావధిగా వెళ్తున్నారని, ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారన్నారు. అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లిక్కర్ మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని, కల్తీ మద్యం తాగి ప్రాణాలు పోతున్న పరిస్థితి ఉందన్నారు. టీడీపీ అనుకూల మీడియాల్లోనూ కథనాలు వస్తున్నాయని, కానీ కూటమి నేతలు వైసీపీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అంతకుముందుకు కోటి సంతకాల సేకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

# నంద్యాల జిల్లా స్థాయి ఓపెన్ చదరంగ పోటీలు.

**నవంబర్ రెండవ తేదీ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో**

**నంద్యాల జిల్లా చెస్ సంఘం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో**

**నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నగదు బహుమతులు**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్,ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ సంయుక్త నిర్వహణలో నవంబర్ రెండవ తేదీ ఆదివారం స్థానిక టేక్కే లో ఉన్న ఈ.ఎస్.సి .ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో జింకా డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఓపెన్ క్యాటగిరిలో నిర్వహిస్తున్నారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో వివిధ వయస్సు కేటగిరీలలో పన్నెండు వేల రూపాయల నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందని జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. రవి కృష్ణ,టోర్నమెంట్ డైరెక్టర్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్. శైలేంద్ర కుమార్,ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, నంద్యాల జిల్లా సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకట్రావు లు తెలిపారు.ఈనెల 30వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర వివరాలు నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఫోన్ నెంబర్ 9010451585 లో తెలుసుకోవచ్చు.

# ప్రతి విద్యార్థి తప్పక అపార్ ఐడి కలిగి ఉండాలి

**పెండింగ్‌లో ఉన్న అపార్ ఐడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి **(Automated Permanent Academic Account Registry)** నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సంబంధిత విద్యా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అపార్ ఐడి పురోగతిపై క్లస్టర్ హెచ్ఎంలు, ఎంఈఓలు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, "అంగన్వాడీ స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అపార్ ఐడి కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు ప్రతి పౌరుడికి అవసరమైనట్లు, విద్యార్థులకు అపార్ ఐడి కూడా అంతే ముఖ్యమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 85 శాతం విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ పూర్తయిందని, మిగిలిన 15 శాతం విద్యార్థుల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. అపార్ ఐడి ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్స్, ప్రభుత్వ ప్రయోజనాలు, వివిధ విద్యా పథకాలు సులభంగా అందుతాయన్నారు. కొంతమంది విద్యార్థుల ఆధార్ కార్డుల్లో పేర్లు లేదా వివరాల్లో పొరపాట్లు ఉండటం వల్ల అపార్ ఐడి జనరేషన్ ఆలస్యమవుతోందని గుర్తించిన కలెక్టర్, "ఆధార్ కార్డులో ఉన్న తప్పులను తక్షణమే సరిచేసి ప్రతి విద్యార్థికి అపార్ ఐడి లభించేలా చర్యలు తీసుకోవాలి," అని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యా అధికారి జనార్ధన్ రెడ్డి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు సకాలంలో అందించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవల కోసం ఆశతో ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తారని, రెవెన్యూ సేవల విషయంలో ఆలస్యాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని 18వ సచివాలయంలో రెవెన్యూ సంబంధిత సేవలలో ఆలస్యాలు ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా, సచివాలయంలో 2025 జనవరి నుండి సెప్టెంబర్ 30 వరకు ప్రజల నుండి అందిన 332 దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వాటిలో ఎక్కువశాతం దరఖాస్తులు వివిధ మండలాల్లో ఉన్న భూములకు సంబంధించినవని, సచివాలయ పరిధిలోని ప్రజల భూసంబంధిత అంశాలు ఇతర మండలాలకు చెందినవని ఆమె గుర్తించారు. తనిఖీలో ఒకే ఒక మ్యూటేషన్ దరఖాస్తు మాత్రమే ఎన్జీవోస్ కాలనీ పరిధిలోనిదని, మిగతా 331 దరఖాస్తులు ఇతర మండలాల పరిధిలో ఉన్న భూములపై నమోదై ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేసేలా సంబంధిత మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయ స్థాయిలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే మండల రెవెన్యూ కార్యాలయాలకు పంపించి, సమయపరిమితిలో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తనిఖీ సమయంలో రెవెన్యూ విభాగ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

**- నగరపాలక యంత్రాంగానికి కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 22)**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ యుద్ధ ప్రాతిపదికన సహాయక, పునరావాస ఏర్పాట్ల చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని అధికారులు, సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి, తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి కమిషనర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకరమైన శిథిలావస్థలో ఉన్న భవనాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి, తక్షణమే సురక్షిత ప్రాంతాలకు/పునరావాస కేంద్రాలకు తరలించాలని, నగరంలో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీలు, కాలువల్లోని పూడిక, అడ్డంకులను వెంటనే తొలగించి నీరు సాఫీగా పారేలా చూడాలని సూచించారు. పోలీసులు, రెవెన్యూ, ఆర్ %డ% బి, నీటిపారుదల (ఇరిగేషన్), విద్యుత్ వంటి అన్ని శాఖల అధికారులతో నియమింపబడిన నోడల్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలనుపర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నోడల్ అధికారులు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు కార్యదర్శులు విధుల్లో ఉండి తమ పరిధిలోని ప్రాంతాలను గంట గంటకు పర్యవేక్షించాలని, తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో ఉండేవారికి త్రాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రజల నుంచి ఫిర్యాదులు, సందేహాలు స్వీకరించడానికి కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో నెంబర్ 08518221847 లేదా 7422992299 లకు కాల్ చేయాలని కోరారు. ఈ అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నగరపాలక సంస్థ అధికారుల, సిబ్బంది సెలవులు అన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అన్ని దానాల్లో అన్నదానం గొప్పది.

**నంద్యాల జనసేన నాయకులు మరాసు గురు బాబు.**






**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ లో బుధవారం ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ వారు ఆహ్వాన మేరకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జనసేన నాయకులు మరాసు గురు బాబు పాల్గొన్నారు. అనంతరం మారాసు గురు బాబు మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చే రోగులకు ప్రతీ రోజు అన్నదానం చేయడం దైవకార్యంతో సమానమని జనసేన నాయకులు మరాసు గురు బాబు అన్నారు అలాగే ఈరోజు నా చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని సుమారు 250 మంది పేదల ఆకలి తీర్చడం సంతోషం గా ఉందని ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ వారి కీ ఎప్పుడైనా సరే నా వంతు ఆర్థిక సహాయాన్ని సపోర్ట్ చేస్తానని తెలియచేసారు ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ రాగురు ఫణింద్ర,మాట్లాడుతూ జనసేన నాయకులు మరాసు గురు బాబు లాగే రాజకీయ నాయకులు కచ్చితంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ అన్నదాన కార్యక్రమంలో ఈరోజు మరాసు గురు పాల్గొనడం అనేది శుభపరిణామామని మా సొసైటీ తరఫున ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మీలాగే నంద్యాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరుతున్నట్లు తెలిపారు,మా సొసైటీ పై ఎప్పుడు మీ సహాయ సహకారాలు ఉండాలని,కోరుతున్నట్లు తెలిపారు, అనంతరం ప్రాజెక్ట్ నేత్ర ఇంచార్జ్ బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ నంద్యాలలో జనసేన పార్టీలో విలువలతో క్రమశిక్షణతో కూడిన రాజకీయాలు చేస్తూ ముందుకు సాగుతున్న జనసేన పార్టీ నాయకులు మారాసు గురు బాబు రాజకీయాల్లోనే కాదు సేవాగుణంలో కూడా ముందు ఉండడం అనేది ఒక్క మరాసు గురు బాబు కు మాత్రమే చెందుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు ఈరోజు మా ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ ఆహ్వానం మేరకు ఈరోజు 250 మంది పేదల ఆకలి తీర్చినందుకు జనసేన పార్టీ నాయకులు మరాసు గురు బాబు కు మా ఫ్రెండ్స్ ఫర్ సేవ సొసైటీ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇలాగే మీరు మా సొసైటీ కి సహాయ సహకారాలు భవిష్యత్తులో అందించాలని మీరు కూడా జనసేన పార్టీలో రాజకీయాల్లో ఉన్నతమైన పదవులు సాధించాలని మా సొసైటీ ద్వారా మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరాసు గురు బాబు, శనిగల కిషోర్ నాయుడు, మహేష్ ,సొసైటీ ప్రెసిడెంట్ రాగురు ఫణింద్ర,సొసైటీ డైరెక్టర్ బాపూజీ నాయక్, ప్రాజెక్ట్ నేత్ర ఇంచార్జ్ బాబా ఫకృద్దీన్, ఇతర సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# ఇండస్ట్రియల్ సెక్టార్‌ను అభివృద్ధి చేయండి

**నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వండి**

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, అలాగే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారానే నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. అందుకే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి స్థాయి సహకారం అందించాలని... వారు పరిశ్రమలు స్థాపించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి, అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని సూచించారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశ్రమల స్థాపకులతో నేరుగా సమావేశమై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించకపోతే జిల్లాలో వృద్ధి రేటు తగ్గే ప్రమాదం ఉందని అందుకే ప్రతి అధికారి సక్రమ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా అందిన దరఖాస్తులపై సమయానికి అనుమతులు ఇవ్వాలని ఆమె సూచించారు. గత త్రైమాసిక కాలంలో మొత్తం 1,353 పరిశ్రమల దరఖాస్తులు అందగా, వాటిలో 1,278 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయబడ్డాయి, ఇంకా 75 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. పరిశీలనలో ఉన్న వాటిపై పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీస్ తదితర శాఖలు నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీల సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి పథకాల కింద జిల్లాలో ఉత్పాదక మరియు సేవా రంగాలకు చెందిన 25 యూనిట్లకు రూ. 210.37 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించింది. జిల్లాలో పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి, కొత్త పరిశ్రమలను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# "మీ డబ్బు - మీ హక్కు" పోస్టర్ ను

**ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్):** మీ డబ్బు %-% మీ హక్కు" అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "మీ డబ్బు %-% మీ హక్కు" అనే గోడ పత్రికను విడుదల చేశారు. యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. నరసింహారావు, ఎల్డీఎం రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ నూనెపల్లె బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, డిఇఓ, కేజీబీవీ ప్రిన్సిపల్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతోందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు, లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు సాధ్యమైనంత వరకు లబ్ధిదారులు లేదా వారి చట్టపరమైన వారసులను సంప్రదించి ప్రయోజనాలు అందించడానికి కృషి చేస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అది సాధ్యం కావడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కారణంగా పెద్ద మొత్తంలో నిధులు బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థల్లో క్లెయిమ్ చేయని రూపంలో నిల్వగా మిగిలిపోతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో, భారత ప్రభుత్వం సమన్వయంతో ఐదు ప్రధాన ఆర్థిక సంస్థలు ౧ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా , ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రారంభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి, సరైన పత్రాలతో సులభంగా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం కూడా ఈ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేయబడిందని వివరించారు. "తమ ఆర్థిక హక్కులను వినియోగించుకోండి. క్లెయిమ్ చేయని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని, మరచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోండి." అని కలెక్టర్ సూచించారు.అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మహిళల అభివృద్ధి కోసం నంద్యాల జిల్లాలోని 27 కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు ఒకటి చొప్పున మొత్తం 27 కంప్యూటర్లు అందజేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఆందోల్ నియోజకవర్గ నూతన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు



**అందోల్ ప్రతినిధి అక్టోబర్ 22( రిపబ్లిక్ న్యూస్)**
వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ముఖ్య ఉద్దేశం, ఒక సమిష్టి సంస్థ తరచుగా ట్రేడ్ యూనియన్ ఇది జర్నలిస్టులో ప్రయోజనాలను సూచిస్తుంది. ఎందుకుగాను ఈ యొక్క యూనియన్ నామకరణం చెయ్యడం జరిగింది. బుధవారము జోగినాథ్ స్వామి ఆలయ ఆవరణలో ఈ నూతన కమిటీ నియమించడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులు అజ్జిగల్ల నర్సింలు (నర్సన్న ముచ్చట్లు) ఉపాధ్యక్షుడు జెల్ల బాగయ్య(సిరి న్యూస్) ప్రధాన కార్యదర్శి ఎం బుచ్చయ్య (రిపబ్లిక్ న్యూస్) కోశాధికారి జోగ్యల్ల రాజు (పిడికిలీ పత్రిక) సలహాదారులు (పవన్ సింగ్, సంగమేశ్వర్, అర్జున్,)కమిటీ సభ్యులుగా ఎండి మక్సుద్, సత్యం, నర్సింలు, నాగరాజ్, నాగేష్, రాజు, మహేష్, సుకుమార్, పోచయ్య, కమిటీ ఆధ్వర్యంలో వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాల సమస్యలు పరిష్కరించండి

**-సభావత్ రాకేష్**



**బషీరాబాద్ అక్టోబర్ 23( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండల పరిధిలోని కొత్లపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు అధ్యాపకుల ఆవశ్యకత ఉందని గ్రామ వివేకానంద యువజన సంఘం గమనించి ,మంగళవారం పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో పలు సమస్యలపైన చర్చించి,బుధవారం మండల అధికారులు ఎంఈఓ రాములు గారిని కలిసి వినతి పత్రాన్ని అందచేశారు.యువజన సంఘం ఉపాధ్యక్షులు సభవత్ రాకేష్ మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులకు అనుగుణంగా సరిపడ అధ్యాపకులు లేనందున విద్యార్థులకు సరైన విద్య బోధన అందడం లేదని వాపోయారు.ఈ విషయంపై మండల ఎంఈఓ రాములు గారితో చర్చించగా సానుకూలంగా స్పందించారు. వెంటనే ఈ సమస్యకి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సీఆర్పీ దత్తాత్రేయ, పాఠశాల ఉపాధ్యాయులు భువనేశ్వర్, గ్రామ యువజన సంఘం సభ్యులు ప్రేమ్ సింగ్ చవాన్, రాథోడ్ నగేశ్,తులసీ రామ్ తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని కటికనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోనగిరి పెద్దులు భార్య బోనగిరి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర మైనింగ్ కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం కటికేనపల్లి గ్రామంలో బోనగిరి పెద్దులు కుటుంబ సభ్యులను పరమార్శించి బోనగిరి లక్ష్మీ ఫోటో కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, పాలకుర్తి రాజేశం గౌడ్, పొన్నం కృష్ణ, చేపూరి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణంఅక్టోబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం, అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత కొమురం భీమ్ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలో కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి రాయికల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ మహేందర్ బాబు రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజిరెడ్డి మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ రాయికల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు పడిగేలా రవీందర్ రెడ్డి మోహన్ మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి.

**ఉపాధ్యాయునిగా మారిన కలెక్టర్ రాహుల్ రాజ్**

**బుధవారం కౌడిపల్లి మండల వెల్మ కన్నె గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**







**మెదక్ అక్టోబర్ 22(రిపబ్లిక్ న్యూస్)**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు.
కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు.
ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.
రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు.
రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు., మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు మరియు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. . అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు.ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ముగిసిన ఆదివాసీల గుస్సాడి పండుగ కోలాబోడి









**రిమ్మ 22 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో ఉన్న ఆదివాసీలు అందరూ కలిసి చివరి రోజు అయిన కోలాబోడి పండగను గ్రామస్తులందరూ ఘనంగా నిర్వహించుకున్నారు. దీపావళికి ముందుగా ఆదివాసులందరూ కలిసి గుస్సాడీ టోపీలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వాటిని ధరించుకొని ఇతర గ్రామంలో ఉన్న గుస్సాడీలను కలిసి వారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారంగా అక్కడి వారితో పండగలో పూజలు నిర్వహించుకొని తిరుగు ప్రయాణంలో చివరికి తమ సొంత గ్రామానికి చేరుకొని దీపావళి తర్వాత మరుసటి రోజు వారి స్వగ్రామంలో కోలాబోడి అనే పండుగను చేసుకున్నారు. ఈ పండుగలో గ్రామంలో ప్రత్యేక పాటలు, నృత్యాలు నిర్వహించి గ్రామంలో కొన్ని ప్రదర్శనలు ఇస్తారు. తదనంతరం గ్రామంలో ఉన్న మహిళలు స్త్రీలు గుస్సాడి టోపీలకు ప్రత్యేక పూజలు నిర్వహించి చివరి రోజు పండగ అయినా కోలాబోడి పండగను రిమ్మ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిమ్మ గ్రామ పెద్దలు అయినా సిడాం. శంకర్ పటేల్, పేందూరు పర్లాద్ (దేవారి), మర్సుకోల. అమృత్ రావ్,( మహాజన్), సిడాం. సీతారాం( కారోబారి), రిమ్మ గ్రామం మాజీ సర్పంచ్ పెందుర్.అనిల్ కుమార్, గ్రామంలోని మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాము కలకలం




**బాత్రూంలోకి దూరిన పాము -భయభ్రాంతులకు గురైన ఉపాధ్యాయులు విద్యార్థులు**

**పాత గ్రంథాలయం పాములకు నిలయం -చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రుల ఆవేదన.**



**యాలాల అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాము కలకాలం రేపింది. బుధవారం ఉదయం పాఠశాలలో గుర్తించిన పాము బాత్రూంలోకి దూరింది. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు భయాందోళనలకు గురయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ తెలిపిన ప్రకారం
బుధవారం యాలాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఉదయం కనపడింది.అది కాస్త బాత్రూం లోకి పాము దూరింది తెలిపారు. దీన్ని గమనించిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ కు





సమచారం అందడంతో విద్యార్థుల ను అందరినీ దూరంగా పంపించి, గ్రామస్తులకు తెలుపగ వారు వచ్చి దాన్ని చంపివేసి బయట పారావేశారు . దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల ప్రక్కన గల పురాతన గ్రంథాలయం కలదు. ఈ గ్రంథాలయంవాడుకలో లేకపోవడం వల్ల పాడుబడి స్థితిలోవస్థలోకి చేరింది. దీంతో పాడు బడిన భవనం నుండి విషపూరితమైన పాములు, తేళ్ళు అప్పుడప్పుడు పాఠశాల లోకి వస్తున్నాయని ఉపాధ్యాయులు గ్రామస్తులు తెలిపారు. కావున పురాతన గ్రంథాలయ భావనం ను బాగు చేసి వాడుకలోకి తీసుకురావాలని దీనిపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# అంధకారంలో నివసిస్తున్న అంబేద్కర్ కాలనీ వాసులు

**పొన్న 22 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
సిరికొండ మండలం పొన్నా గ్రామం అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న దళితులు అంధకారంలో నివసిస్తున్నారు. అంబేద్కర్ కాలనీలో దాదాపు 20 పోల్స్ ఉండగా అందులో రెండు విద్యుత్ దీపాలు వెలగడం దురదృష్టకరం. సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యుత్ దీపాలు విధించకపోవడంతో పక్కనే ఉన్న పంట పొలాల నుండి విష సర్పాలు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇళ్లల్లో మహిళలు పిల్లలు రాత్రి సమయానికి బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాత్రి కాలం వెళ్లదీస్తున్నారు.దీపావళి పండుగ సందర్భంగా కూడా అంబేద్కర్ కాలనీ చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. క్రమం తప్పకుండా ఇంటి టాక్స్ చెల్లిస్తున్న వీధి



దీపాలు ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్న విధించడం లేదు.ఇకనైనా సంబంధిత అధికారులు ఇట్టి పరిష్కారం కోసం అంబేద్కర్ కాలనీలో విద్యుత్ దీపాలు పెట్టగలరని అంబేద్కర్ కాలనీవాసులు వాపోతున్నారు.



# మెట్పల్లిలో మైనార్టీ శాఖ ప్రత్యేక అధికారుల పర్యటన....

## అధికారులను సన్మానించిన జెట్టి లింగం





**మెట్పల్లి, అక్టోబర్ 22: రిపబ్లిక్ న్యూస్ :-**
మెట్పల్లి పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల, శాధిఖానా, మరియు రెండు ఖబ్రస్థాన్ ల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు మైనార్టీ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ జువ్వడి నర్సింగ్ రావు సూచనల మేరకు ఈ రోజు జగిత్యాల జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ ఎస్ చిత్రు జూనియర్ అసిస్టెంట్ శ్రీ ఏ. మురళి మెట్పల్లి పట్టణంలో పర్యటించారు. అధికారులు ఉర్దూ మీడియం పాఠశాల అసంపూర్తి భవన పరిస్థితి, మౌలిక సదుపాయాల లోపాలు, శాధిఖానా మరియు ఖబ్రస్థానాల నిర్మాణ అవసరాలను పరిశీలించారు. పాత భవనాలు దెబ్బతిన్న కారణంగా కొత్తగా నిర్మిత పాఠశాల నిర్మాణం భవనాము, విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు తక్షణం అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అఖ్తర్ జాని, తమీజ్, రజాక్, నదీం, సదా, వకీల్, హుస్సేన్, పార్టీ జనరల్ సెక్రటరీ తుమ్మనపెల్లి రాంప్రసాద్, మెట్పల్లి టౌన్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోకీం,అదేపు వెంకట రమణ, ఉర్దూ మీడియం హెడ్ మాస్టర్ దువ్వడి ప్రవీణ్, కాంట్రాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను యాదవులు సద్వినియోగం చేసుకోవాలి

## అఖిల భరత యాదవ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్





**జగిత్యాల: అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్:**
యాదవుల రాజకీయ చైతన్యం కోసం ఈనెల 24 శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ఖాదర్ గూడెం గ్రామం వద్ద గల ఫార్మ్ అరవింద రిసార్ట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ (ట్రైనర్స్) నిపుణులతో యాదవుల కోసం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఇట్టి శిక్షణ తరగతులను స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని యాదవ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సొగాని కొమర యాదవ్ పిలుపునిచ్చారు..జగిత్యాల ప్రెస్ క్లబ్ నిర్వహించి పత్రిక సమావేశంనిర్వహించారుఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ ,యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల రాజకీయ చైతన్యం కోసం, రాజ్యాధికారం వైపు యాదవులు అడుగులు వేసేలా సొగాని కొమురయ్య యాదవ్ తన సొంత నిధులతో యాదవులకు ఉచిత రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని అన్నారుఈ సందర్భంగా యాదవులం ఆదివారం మాంసం తినమని ప్రతిజ్ఞ చేశారు..
అనంతరం సొగాని కొమురయ్య యాదవ్ ని, బల్కం మల్లేష్ యాదవ్ ని గనవేని మల్లేష్ యాదవ్ శాలువాతో సన్మానించిన ఉప్పరి పేట శ్రీకృష్ణ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో.. కొక్కెర మల్లేష్ యాదవ్, మానుక కన్నయ్య యాదవ్, నీలం మోహన్ యాదవ్,ఎక్కల్ దేవి మధు యాదవ్, తీరుపతి మహేష్,వెంకటేష్ కూలదీప్ శ్రీనివాస్ రంజిత్ మహేందర్ మల్లేష్ యాదవ్ మనీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుంది

## -బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి.

## సోయ రైతులకు అండగా ఉంటాం. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి.

**బోత్ 22 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** గత కొన్ని రోజులుగా బోథ్,ఇచ్చోడ , ఆదిలాబాద్ మార్కెట్ యార్డులలో సోయా ధాన్యాన్ని ఆరబెడుతున్నారని త్వరగా కొనుగోలు చేయాలని, వర్షం ద్వారా రంగు మారిన, నానిపోయిన ధాన్యాన్ని, అధిక మొత్తంలో దిగుబడి ఉండడం వల్ల ఒక ఎకరానికి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని రైతుల కోరడంతో అదిలాబాద్ జిల్లా కలెక్టర్, మార్క్ ఫేడ్ డిఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి సమాచారం అందించి త్వరలో సోయాబీన్ కొనుగోలు చేయాలని కోరారు రెండు మూడు రోజుల్లో సోయాబీన్ పూర్తిస్థాయి కొనుగోలు షెడ్యూలు విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి కార్యాలయం తెలిపింది.



# ఇటిక్యాల మోడల్ స్కూల్ నుండి కబడ్డీ జాతీయ క్రీడలకు వేముల తన్వి ఎంపిక




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ 16 న సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర స్థాయి అండర్ 14 గర్ల్స్ కబడ్డీ పోటీలు జరిగాయి. జగిత్యాల బాలికల జట్టులో ఉత్తమ ప్రదర్శన చేసిన మోడల్ స్కూల్ ఇటిక్యాల విద్యార్థిని వేముల తన్వి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయి తెలంగాణ జట్టు కి ప్రాతినిధ్యం వహిస్తుంది అని వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలియజేశారు విద్యార్థి వేముల. తన్వి, వ్యాయామ ఉపాధ్యాయునీ ప్రిన్సిపల్ కొల్లూరి సంతోష్ కుమార్ మరియు ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు అభినందించారు..

# రాయికల్ మార్కెట్ యార్డులో మొక్కజొన్నలు అమ్మకము ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్


## - మొక్కజొన్నలు కనీస మద్దతు ధర 2400



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
రైతన్నలు పండించిన మొక్కజొన్నలు అగ్గకో సగ్గాకో దళాలకు పాలు కావద్దని రైతులు పండించే చివరి గింజను ప్రభుత్వం నిర్ణయించే మద్దతు ధరకు 2400 అమ్ముకునే విధంగా రాయికల్ పట్టణంలో ఇటిక్యాల బైపాస్ రోడ్ సమీపం వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ పేడ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు నేడు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పడిగేల రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజరెడ్డి రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ పిప్పోజి మహేంధర్ బాబు రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ భూపతిపూర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ నుండీ శబరిమల అయ్యప్ప కు పాదయాత్ర చేస్తున్న సురేందర్- దీపక్





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన తిరుకోవెల సురేందర్, లింగాపూర్ కు చెందిన యాచమనేని దీపక్ లు అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరి సన్నిధానంకు బుధవారం పాదయాత్రగా బయలుదేరారు. రాయికల్ అభినవ శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామని దర్శించుకుని రెండవసారి శబరిమాలకు పాదయాత్ర ప్రారంభించారు. 53రోజులు సాగే ఈ పాదయాత్ర లోక కళ్యాణార్థం, హిందూ ధర్మ విశిష్టత కోసం మా ఈ పాదయాత్రను రెండవసారి చేస్తున్నట్లు తెలిపారు అదికాక

# చిలకగూడెం దీపావళి పండుగ దండారి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 22, ( పబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి చిలక గూడెం లో దీపావళి పండుగ సందర్భంగా దండారి వేడుకల్లో పాల్గొని గుస్సాడి నృత్య ప్రదర్శన తిలకించి, జంగుబాయి దేవత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
వెంట గ్రామ మండల నాయకులు రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మొ రాహనుమాన్లురాయికల్ సింగిల్విండో చైర్మన్ మల్లారెడ్డి ఏనుగు మల్లారెడ్డి మాజీ సింగల్ వీండో చైర్మన్ పడిగెలా రవీందర్ రెడ్డి కోల శ్రీనివాస్ ఆత్రం భీమ్ తాసిల్దార్ నాగార్జున ఎంపీడీవో బింగి చిరంజీవి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మరియు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు



**మెట్టుపల్లి :అక్టోబర్ 22, రిపబ్లిక్ న్యూస్:-** జగ్గాసాగర్ గ్రామం నుండి కొండ్రికర్ల రహదారి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొరవతో మంజూరు చేయబడింది కాగా నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడానికి వచ్చి ప్రజలను మోసం చేయడం సబబు కాదు, విద్యాసాగర్ రావు పై మరియు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గారిపై అనుచిత మాటలు సబబు కాదు, అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా నియోజకవర్గం సమస్యలను పరిష్కరించడానికి ముందుండే నాయకులు వారు,మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను మాత్రమే కాదు చెప్పనివి కూడా పనులు చేయించిన ఘనత బీఅర్యస్ పార్టీ నాయకులదని , బాండ్ పేపర్ రాసిచ్చిన పనులు మరియు ఇంకెన్నే పనులు పూర్తి చేసాం అని , విద్యాసాగర్ రావు ని ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ని విమర్శించే నైతిక హక్కు జువ్వాడి కృష్ణా రావు కు మరియు కాంగ్రెస్ పార్టీ కి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్యస్ పార్టీ నాయకులు ముదాం నర్సింమ్లు, పుల్ల జగన్ , గడ్డం రాజారెడ్డి , మెండె రమేష్ , రంగు మహేష్, గోపాడిడి జగన్ , రాజెంధర్ , డాకురి వెంకటేష్ , పిడుగ శ్రీనివాస్, పూదరి తిరుపతి , అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసు సేవా సమితి రెండో వార్షికోత్సవ సమావేశం



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 22, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన ద్వితీయ వార్షికోత్సవ సమావేశంలో పాల్గొనడం జరిగింది ఇట్టి సమావేశంలో శ్రీనివాస మిత్రులు డాక్టర్ కటకం శ్రీనివాస్, ఉడుతా శ్రీనివాస్ ,మండలజీ శ్రీనివాస్ , సాంబారి శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్,అంకం శ్రీనివాస్, గరిపెల్లి శ్రీనివాస్ ,దాసరి శ్రీనివాస్, తుమ్మెన పెల్లి శ్రీనివాస్ ,ఓటకారి శ్రీనివాస్ ,తాటిపాముల శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్ లో పాల్గొన్న జరిగింది .చలో కరీంనగర్ యాత్రలో భాగంగా వీరంతా సమావేశం అయ్యారు